షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
డా॥ SK. మహమ్మద్ అలి
ఫోన్ : 0861 - 2340032

స్థాపితం : 1930
LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 34 22-8-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

## "చిరు"గాలి తుఫాన్‌గా మారుతోంది!

చిరంజీవి రాజకీయ ప్రవేశానికి రాజముద్రిక పడింది. పాతికేళ్ల క్రితం ఎన్టీఆర్ తరహాలోనే 17తేది ఒక చిన్న ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి రాజకీయాలలోకి వచ్చేస్తున్నానోచ్... అని ప్రకటించేశాడు చిరంజీవి. ఎన్టీఆర్‌ను అనుకరిస్తున్నాడని చెప్పలేము కానీ, ఇద్దరికీ చాలా పోలికలే కన్పిస్తున్నాయి. ఆయన వలె ఈయన కూడా ప్రెస్ కాన్ఫరెన్స్‌తో ఆరంగేట్రం చేశాడు. అప్పుడు మాదిరే ఇప్పుడూ, పార్టీ పేరు, జెండా రంగు చెప్పకుండా తిరుపతి బహిరంగసభ వరకు సస్పెన్స్‌లో పెట్టారు. ఆనాడు నాదెండ్ల భాస్కర్‌రావు కాంగ్రెస్ నుంచి వచ్చి పక్కన నిలబడితే, ఇప్పుడు హరిరామజోగయ్య కుడిపక్క, డాక్టర్ మిత్రా ఎడమ పక్క నిల్చున్నారు. ఎన్టీఆర్‌కు హరికృష్ణ తోడు వున్నట్లు, చిరంజీవికి కూడా కుటుంబం నుంచి అల్లు అరవింద్, పవన్‌కళ్యాణ్ చేదోడువాదోడు కాబోతున్నారు.

### తొలి సమావేశంలోనే శుభశకునం

రాజకీయాలలో ఒక కొత్త శకం ప్రారంభించాలన్నది చిరంజీవి సంకల్పం. ఆయన తొలి ప్రెస్ కాన్ఫరెన్స్ ఆ లక్ష్యానికి అద్దం పట్టింది. సాధారణ రాజకీయవాదుల వలె ప్రత్యర్థుల మీద దుమ్మెత్తి పోసి, వారికంటే తాను ఘనుడనని చెప్పుకోవడం కాకుండా, పూర్తి సానుకూల దృక్పథం ప్రదర్శించాడు చిరంజీవి. చూసే వారికి కొత్తగా, వింతగా కన్పించినా రాజకీయాలలో సంతోషంగా ఆహ్వానించదగిన మార్పు ఇది. ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ ప్రస్తుత ప్రభుత్వ అవినీతి మీద పాసుపతాస్త్రాలు విసురుతుందని అందరూ ఆశించారు. కానీ చిరంజీవి ఆ వూసే ఎత్తలేదు. కొత్త కొత్త తిట్లతో రంజుగా వుంటుందని ఆశపడి ఆత్రంగా వెళ్లిన పత్రికల వారికి నిరాశే మిగిలింది. అయితే ఈ ధోరణి చదువుకున్న మధ్య తరగతి వర్గాలకు చాలా బాగా నచ్చింది. రాష్ట్రం మొత్తం మీద కోట్లాది మంది ప్రెస్ కాన్ఫరెన్స్ జరుగుతున్నంత సేపూ టివి ఛానళ్లకు అతుక్క పోయారు.

జనం ఆశించిన రాజకీయ వివాదాల జోలికి పోకుండా, జనం మనసులకు హత్తుకునే సాంఘిక న్యాయాన్ని ప్రస్తావించి చాలా తెలివిగా వల విసిరాడు చిరంజీవి. సినిమా వాడు కాబట్టి, రాజకీయాలలో బోల్తా పడతాడని భ్రమపడిన పరిశీలకులనే బొక్కబోర్లా పడదోశాడు. రాజశేఖరరెడ్డి కంటే ఎక్కువగా ఆయన ప్రజలకు ఏమి చేయ



తరువాయి 14వ పేజీలో

చారిత్రక నగరిలో
అందానికి ఓ సరికొత్త చిరునామా CMR

సింహపురికి సి.యం.ఆర్ ఆగమనం:
సాంస్కృతికంగా ఎంతో ప్రసిద్ధి చెందిన సింహపురి నగరంలో 40,000 చ. అడుగుల వైశాల్యంతో సి.యమ్.ఆర్. వారు ఓ అద్భుతమైన ప్రపంచం ఆవిష్కరించబోతున్నారు. ధాన్యానికీ, సాంప్రదాయాలకు పుట్టినిల్లైన నెల్లూరు నేడు సాంకేతికంగా, పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. నగర పౌరుల జీవనశైలిని ప్రతిబింబిస్తూ సనాతన మరియు ఆధునికత ఫ్యాషన్ను మేళవించి సి.యమ్.ఆర్. మాల్ ఇప్పుడు ఓ అద్వితీయమైన వస్త్ర, స్వర్ణాభరణాల శ్రేణితో అన్ని వయస్సుల వారిని ఆకట్టుకోనుంది.



చందన గ్రూప్ మిమ్మల్ని
హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తుంది...

సి.యమ్.ఆర్ షాపింగ్ మాల్ ఆవిర్భావానికి
తేదీ 27-8-08 బుధవారం ఉ॥ 10 గంటలకు

"జ్యువలరీ గ్రౌండ్ ఫ్లోర్" ప్రారంభకులు
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు



శిల్క్ & డిజైనర్ శారీస్ ఫస్ట్ ఫ్లోర్ ప్రారంభకులు
శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు



"చుడీదార్స్ & కిడ్స్ రెడీమేడ్స్ సెకండ్ ఫ్లోర్ ప్రారంభకులు
శ్రీ కె.రామ్‌గోపాల్ I.A.S గారు



జెంట్స్ రెడీమేడ్స్ థర్డ్ ఫ్లోర్ ప్రారంభకులు
శ్రీ బి.మల్లారెడ్డి I.P.S గారు





అందరికీ ఇదే మా హృదయపూర్వక ఆహ్వానము



3rd 3rd ఫ్లోర్ : షూటింగ్స్ షర్టింగ్స్, జెంట్స్ రెడీమేడ్స్ & బెడ్‌షీట్స్
2nd 2nd ఫ్లోర్ : చుడీదార్స్, గాగ్రాస్, డ్రస్ మెటీరియల్స్ & కిడ్స్ రెడీమేడ్స్
1st 1st ఫ్లోర్ : శిల్క్ శారీస్, డిజైనర్ శారీస్, వర్క్ శారీస్, మాచింగ్ & ఏక్ససరీస్
G గ్రౌండ్ ఫ్లోర్ : 916 హాల్‌మార్క్ జ్యువలరీ, డైమండ్, సిల్వర్ ఆర్టికల్స్, కాస్మొటిక్స్
CMR FAMILY SHOPPING MALL NELLORE
అతి పెద్ద ఫ్యామిలీ షాపింగ్ మాల్

## పొదలకూరులో అతిసార

పొదలకూరు మండలంలో గత కొంత కాలంగా అతిసార వ్యాధి ప్రబలి ప్రజలు ఆసుపత్రుల పాలవుతున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసిన అతిసార వ్యాధికి గురైన వారే కన్పిస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు అతిసార కారణంగా ప్రాణాలు విడిచారు. అమ్మవారిపాళెం గ్రామంలోనూ ఓ మహిళ

### పట్టని పాలకులు

మృతి చెందింది. కళ్యాణపురం, పొదలకూరులోని వినాయకమాన్యం ప్రాంతాల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా వుంది. కూలీనాలీ చేసుకొని పొట్టనింపుకొనే సన్నజనం ఈ వ్యాధి బారినపడి వైద్య చికిత్స చేయించుకోలేక కుటుంబాలను పోషించుకోలేక సతమతమౌతున్నారు. అతిసార వ్యాధి ప్రబలినపుడు మాత్రం హడావిడి చేసే వైద్యాధికారులు గ్రామాల్లో శాశ్వత నివారణ చర్యలు

తొరవ 14వ పేజీలో



కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయిల్ డీలర్లతో డీజిల్ కొరతపై చర్చిస్తున్న జాయింట్ కలెక్టర్ రాజేంద్రప్రసాద్.

## సర్వేపల్లిలో చావు రాజకీయం

కర్నాటకలోని చిక్ మంగుళూరు పవర్ ప్రాజెక్టుల్లో పనిచేస్తూ వరద తాకిడికి మృతి చెందిన వారిలో వైపాడు చెందిన మత్స్యకారులు వున్నారు. పడమటిపాళెంకు చెందిన కటారి రామకృష్ణ, తంగి జయరామయ్య మత్స్యంగారి వేలు, తోటకూరు సుబ్బారెడ్డి పవర్ ప్రాజెక్టుల్లో పనిచేస్తూ వరదల

### మృతుల కుటుంబాలను ఎగదోస్తున్నారు.

కారణంగా ప్రాణాలు విడిచారు. కృష్ణపట్నం పోర్టు నిర్మాణం కారణంగా వేట సరిగా జరగక వలసలు పోయిన వీరు అనుకోని సంఘటనతో మృతి చెందడం వారి కుటుంబాలు కన్నీరు మున్నీరవుతున్నాయి. వీరికి నష్టపరిహారం చెల్లించడం రాజకీయ రంగు పులుముకొంది. కర్నాటకలో వరద సంభవించిన పవర్ ప్రాజెక్టు టిడిపి జిల్లా అధ్యక్షుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిది కావడం

తొరవ 14వ పేజీలో

# పూటగడవని చేనేత కార్మికులు

జరీ, పట్టుచీరలకు ప్రసిద్ధి చెందినది వెంకటగిరి. అలాంటి వెంకటగిరి ప్రాంతంలో చీరల అద్దకం పనివారు వస్తులతో సతమతమవుతున్నారు. నూతన వస్త్రాలకు డిజైన్లు వేయడంలో అద్దకం పని వారిది ప్రధాన పాత్ర. పలు కుటుంబాలు అనాదిగా ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే ఇటీవలకాలంలో చేనేతలకు ప్రభుత్వం నుంచి తగిన సహకారం లేకపోవడంతో వృత్తి దెబ్బతిసింది. ఈ పరిస్థితులలో చీరలపై ప్రింటింగ్ వేసేవాళ్లు ముఖ్యంగా టై అండ్ డై పని వారు గిరాకి లేక కుటుంబాలను పోషించలేక అవస్థలు పడుతున్నారు. మరోవైపు అద్ద

### ఋణసాయం కోసం అభ్యర్థన

కం రంగుల ధరలు పెరగడం వీరిపై మోయలేని భారం పడింది. చీరల అద్దకం కూలీ పెంచమన్నా వ్యాపారులు అందుకు అంగీకరించక పోవడంతో కూలీ గిట్టుబాటుగాక అష్టకష్టాలు పడుతున్నారు. తమను ఆదుకోమని పలుమార్లు మంత్రి రాజ్యలక్ష్మమ్మను కోరిన ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి అద్దకం పరిశ్రమకు రుణాలు మంజూరు చేయాలని, పనివారికి గిట్టుబాటు కూలీ ఇప్పించాలని వారు కోరుతున్నారు.

### ప్రాణాలు కోల్పోతున్న మూగజీవాలు

నోరులేని మూగజీవాలు పశువైద్యుల సమ్మె కారణంగా ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రభుత్వం పిఆర్‌సి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పశువైద్యులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. ఈ

తొరవ 14వ పేజీలో




పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ ఆశ్రమంలో ఏర్పాటుచేసిన గాంధీజీ సిద్ధాంత శిక్షణా శిబిరంలో ప్రసంగిస్తున్న ప్రముఖ సర్వోదయ నాయకుడు లవణం.



నెల్లూరు బారకాస్‌లోని అంజుమన్ కార్యాలయం వద్ద ఆగస్టు 15తేది జాతీయ జెండాను ఎగురవేస్తున్న షేక్ మౌలానా ముఫ్తీ ఇలియాస్ ఖాస్మి ప్రక్కన ఇతర ముస్లిం నాయకులున్నారు.

## గ్యాస్ ఏజన్సీల ఇష్టారాజ్యం!

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో గ్యాస్ ఏజన్సీల నిర్వాహకుల కారణంగా మండలంలోని గ్యాస్ వినియోగదారుల పలు ఇబ్బందులు పడుతున్నారు. 15 పంచాయతీల సంబంధించి ప్రజల అవసరాల కోసం బుచ్చిరెడ్డిపాళెంలో హెచ్‌పి, ఇండియన్ గ్యాస్ ఏజన్సీలను ఏర్పాటు చేయించారు అధికారులు. వీటి పరిధిలో 8వేల గ్యాస్ కనెక్షన్లు వున్నాయి. ఈ రెండు గ్యాస్ గ్యాస్ ఏజన్సీల నిర్వాహకులు ప్రజలకు సకాలంలో సిలిండర్లను అందజేయకుండా బ్లాక్‌లో విక్రయిస్తుండడంతో గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజలు నానా అగచాట్లు పడాల్సివస్తుంది. హెచ్‌పి గ్యాస్‌ఏజెన్సీపై పలు ఫిర్యాదులు

### నానా తిప్పలు పడుతున్న బుచ్చివాసులు

రావడంతో దానిని రద్దు చేసి ఆ బాధ్యతలు నెల్లూరులోని శుభాగ్యాస్ నిర్వాహకులకు అప్పగించారు. ఏజెన్సీ మారినా ప్రజల కష్టాలు తప్పలేదు. పాత పందికొక్కులైన గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తమ చేతివాటం ప్రదర్శించి విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తున్నా అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తుండడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం

తొరవ 14వ పేజీలో

## జాతీయజెండాకు అవమానం

మువ్వన్నెల జెండాకు తడ అపాచి కంపెనీలో అవమానం జరిగింది. ఆగస్టు 15న స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా జెండా వందనం చేస్తారు. అయితే మాంబట్టులోని అపాచి కంపెనీ వారు తమ కార్మికులకు పంచిన జాతీయ పతాకంలో అశోకచక్రం మాయమైంది. జెండాలో మధ్యలో వుండే అశోక చక్రాన్ని తప్పించి జెండాలను ముద్రించడంతో జాతీయ పతాకానికి తీవ్ర అవమానం జరిగింది. కొంతమంది కార్మికులు దీన్ని యాజమాన్యం దృష్టికి తీసుకుపోయినా వారు ఆగ్రహించి ఈ జెండాలను ధరించవలసిందేనని ఆదేశించడంతో కార్మికులు తలవంచక తప్పలేదు.

### అపాచి ఫ్యాక్టరీ చేసిన తప్పిదం క్షమార్హం కాదు

ఉన్నతాధికారులు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని జాతీయ జెండాను అవమానించిన అపాచి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### జూనియర్ కాలేజ్

వెంకటగిరి నియోజక వర్గంలోని బాలయపల్లి మండలం వెంగమాంబ

తొరవ 14వ పేజీలో



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ప్రసంగిస్తున్న మహిళా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన కలెక్టర్ రాంగోపాల్, ఎస్పీ మల్లారెడ్డి వున్నారు.

# చిరంజీవి రాకతో రాజకీయాలు మారుతాయి!


నవశకానికి నాంది పలుకుతా.

గత కొంతకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ప్రఖ్యాత సినీ హీరో, మెగాస్టార్ చిరంజీవి రాజకీయ రంగ ప్రవేశంపై ఊహాగానాలకు తెరదించుతూ చిరంజీవే స్వయంగా రాజకీయాల్లోకి వస్తున్నానని, ఇకపై ప్రజాసేవ చేస్తానంటూ 17వ తేదీ విలేకరుల సమావేశం పెట్టి ప్రకటించడంతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. చిరంజీవి రాజకీయాల్లోకి వస్తాడా? రాడా? అన్న మీమాంసలో వున్న వారికి స్పష్టత వచ్చేలా అభిమానులకు ఉత్సాహం కలిగించేలా చిరంజీవి తన రాజకీయ రంగ ప్రవేశంపై సవివరంగా తెలియజెప్పారు. జాతిపిత గాంధీజీ, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్, మదర్‌థెరిస్సా, అంబేద్కర్, జ్యోతిరావ్ పూలే, ఎన్టీ రామారావుల స్ఫూర్తితో రాజకీయాల్లో కొనసాగి ప్రజలకు సేవ చేస్తానని, రాష్ట్రాన్ని సంతోషాంధ్రప్రదేశ్‌గా మారుస్తానని చెప్పారు. ప్రజల కష్టాలు తీర్చి వారి కనీస అవసరాలైన విద్య, వైద్యాన్ని ఇవ్వడం తన ధ్యేయమన్న చిరంజీవి తన సున్నిత మనస్తత్వమే తనకు ప్లస్ పాయింటన్నారు. హ్యూమనిజంతో రాష్ట్రంలో సమూల మార్పులు తీసుకొస్తానని చెప్పారు. ఈ నెల 26వ తేదీన తిరుపతిలో జరిగే బహిరంగసభలో తన జెండాను, అజెండాను, పార్టీ పేరును ప్రకటిస్తామన్నారు. చిరంజీవి ప్రకటనతో అటు అభిమానులు, ఇటు చిరంజీవి పార్టీలోకి వస్తున్న నాయకులు ఉత్సాహాన్ని నింపుకొన్నారు. ఈ విషయంపై చిరు అభిమానులు, ఆయన పార్టీ నాయకులు వెల్లడించిన అభిప్రాయాలు క్రింది విధంగా వున్నాయి.

## పేదల కష్టాలు తీరుతాయి

మెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లోకి రావడం రాష్ట్ర ప్రజలందరికి శుభపరిణామం. పేదలు ఎదుర్కొంటున్న కష్టాలు అర్థం చేసుకొని వారికి చేయూతనందించగల ఏకైక నాయకుడు చిరంజీవే. చిరు రాజకీయ ప్రవేశం దేశ చరిత్రలోనే ఒక సంచలనం కానుంది. అభిమానులు, యువత ఆయన్ను ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకొంటున్నారు. కాబోయే ముఖ్యమంత్రి చిరంజీవే.



కొట్టి వెంకటేశ్వర్లు, చిరంజీవి ఫ్యాన్స్.

## రాజకీయాలు మారుతాయి

రాష్ట్ర రాజకీయాల్లోకి అడుగు పెడుతూ చిరంజీవి చేసిన ప్రకటన పలు పార్టీల్లో తీవ్ర సంచలనం కల్గించింది. సేవాభావం కల్గిన చిరంజీవి రాక రాష్ట్ర రాజకీయాల్లో నూతన అధ్యాయాన్ని సృష్టించనుంది. సినీ రంగంలో తన నటనతో అశేష అభిమానులను సంపాదించుకొన్న ఆయన రాజకీయాల్లోనూ తనదైన శైలిలో రాణించనున్నారు.



జి.నరేంద్ర యాదవ్, నెల్లూరు.

## చిరంజీవే ముఖ్యమంత్రి



రాజకీయాలలో అడుగిడిన చిరంజీవి ముఖ్యమంత్రి కావడం తథ్యం. యువతకు పెద్ద పీట వేస్తూ చిరంజీవి రాష్ట్ర రాజకీయాలను సమూలంగా మార్చనున్నారు. ఆయన సారథ్యంలో అవినీతిరహిత రాష్ట్రం ఏర్పడనుంది. చిరంజీవి ఆశయాలు, పేదలకు సేవ చేయాలన్న ఆలోచన నచ్చి నేను చిరంజీవి పార్టీలో చేరడం జరిగింది. పదవులు ఆశించి రాలేదు. కార్యకర్తలా కష్టపడి పనిచేస్తా..

బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఎమ్మెల్సీ.


తరలిరండి... తిరుపతికి!

## మీరు ప్రకటించే రాజకీయపార్టీ జనహృదయ విజేతవుతుంది

స్వయంకృషితో ఎదిగి సినీ వినీలాకాశంలో
మగధీరుడనిపించుకొన్నారు
నేను సైతమంటూ బ్లడ్ బ్యాంకు, ఐ బ్యాంకుల స్థాపనతో
ఆపద్బాంధవుడయ్యారు
ఏళ్లు, పూళ్లుగా ఎదుగూ బొదుగూలేని
సామాన్యుల కలలు సాకారం చేయను
మీరు స్థాపించే పార్టీతో అందరివాడయ్యి
ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించడం ఖాయం.



| | | |
|---|---|---|
| బేతిరెడ్డి సత్యనారాయణరావు<br>సెక్రటరి, ఆత్మకూరు మండలం<br>సెల్ : 98668 12535 | పాశం ప్రభాకర్<br>వారధి, వెంకటాచలం మండలం<br>సెల్ : 98499 89132 | నల్లపల్లి రాజ<br>సెక్రటరి, కావలి<br>సెల్ : 98498 93163 |
| శెట్టిపల్లి చినబాబు MA<br>సూళ్ళూరుపేట నియోజకవర్గ వారధి<br>సెల్ : 98489 52424 | చిన్నపరెడ్డి<br>వారధి, బాలాయపల్లి<br>సెల్ : 99594 39578 | కోన ప్రకాష్<br>వారధి, వెంకటగిరి |



కొట్టి వెంకటేశ్వర్లు
అధ్యక్షుడు

చిరంజీవి సేవా సమితి శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.


సేవామూర్తుల స్ఫూర్తితో,
ఆదర్శాల బాటలో సేవకునిగా
పదండి ముందుకు
పదండి త్రోసుకు
పోదాం... పోదాం... పైపైకి!
ఓ చిరంజీవ ప్రభంజనంతో హోరెత్తండి...
భావ వేగమున ప్రసరించండి...
వర్షుకాభ్రముల ప్రళయ ఘోష వలె
లక్షలాదిగా తరలిరండి...
నవయుగ రాజకీయ వైతాళికుడు
పద్మభూషణ్, డాక్టర్ చిరంజీవి గారికి
అండగా నిలవండి.
పార్టీ ప్రకటన : ఆగష్టు 26వ తేది
చారిత్రాత్మక స్థలం : అవిలాల మైదానం, తిరుపతి.
జయహో చిరంజీవి
బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి
ఎమ్మెల్సీ, నెల్లూరు.